"నువు చేసింది పాపమే."
"జీవితానికున్న విలువల్ని మంటకలిపేశావ్." ఏడ్చి గోలపెట్టోంది అంతరాత్మ.
అప్రయత్నంగా కళ్లు తుడుచుకున్నాడు భగవంతం

"ఆ... ఆ.. అప్పుడు తన్ని, తగలేసి ఇప్పుడు ఏడిస్తే ప్రయోజనమేముంటుంది? నడు నడు. ఇంకా ఆలస్యమైతే పెళ్లివారికి పొద్దున్నే కాఫీ, టిఫిన్‌లు అందివ్వలేరు." వేను ముందు దిగులుగా నిలుచున్న తమ్ముడిని ఒక్క కసురు కసిరాడు అన్నగారు.

"అప్పుడు మా గురూగారు ఎర్ర షర్టు వేసుకున్నారేమో. ఆ చొక్కా వేసుకుంటే ఆయనకి భలే కోపం వచ్చేస్తుంది. ఇప్పుడు తెల్ల షర్టు వేసుకున్నారు. అందుకే శాంతంగా ఆలోచిస్తున్నారు. 'జీవితమే రంగుల వలయం' అంటూ సినిమా పాట అందుకున్నాడు రాము.

"చాల్లేరా! గొప్ప జోకేశాననుకుంటున్నావేమో! నువ్వూ, మీ గురూగారు ఇట్లాగే ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ ఉంటే, రేపొద్దున్న పెళ్లివారు మనకు డబ్బులివ్వకుండా మన మొహాలకి తెల్ల రంగు వేస్తారు. అందులోంచి మనం తీర్చాల్సిన అప్పులు అన్ని రంగులలో కనిపిస్తాయి. తొందరగా సామానులు ఎక్కించండి. ఆ పెద్ద స్టౌవ్‌లు పెట్టారో లేదో చూడండి. ఆఖరి నిముషంలో వాళ్లు బ్రతిమిలాడితే ఇంకోటి ఒప్పుకున్నాను లేకపోతే అసలు మీ మీద ధైర్యం చేసి వదిలేవాడినే కాదు. ఎలా చేస్తారో, ఏమిటో?" అన్నగారికి తమ్ముడు సవ్యంగా పని పూర్తి చేసుకువస్తాడనే నమ్మకం లేక భయంగా అన్నారు.

"మీరేం కంగారుపడకండిసార్! అన్నీ దివ్యంగా చేసుకువస్తారు. మీరు మీ పన్లోకి నిశ్చింతగా వెళ్లండి. పార్వతి అమ్మగారే ఉంటే వేను బయలుదేరబోతుంటే ఎంతో హడావుడి చేసేవారు. దిష్టితీసి, కొబ్బరికాయ కొట్టి శకునం వచ్చేవారు. సార్! నేను రెడీ...ఆ రాజేశ్వరా విలాస్ కాఫీ క్లబ్‌కీ జై" అంటూ హారన్ మోగిస్తూ స్టీరింగు ముందు కూర్చున్నాడు రాము.

వాడే డ్రైవరు కమ్ అసిస్టెంట్ భగవంతానికి.

భగవంతం కూడా వేను ఎక్కి కూర్చున్నాడు.

వేను ఊరి బయటకు పరుగులు తీస్తోంది. సాయంకాలపు చల్లదనం మనస్సుకు హాయినిస్తోంది. అస్తమిస్తోన్న పడమటి సూరీడు నారింజ రంగులో మెరిసిపోతున్నాడు గుండ్రంగా. రాము రంగుల గురించి ఇందాక మాట్లాడిన మాటలు జ్ఞాపకమొచ్చాయి.

"ఏరా రామూ! ఆ సూర్యుడ్ని చూడు. నారింజ రంగులో ఎంత అందంగా ఉన్నాడో! ఇప్పుడు ఆ సూర్యుడి మనస్సులో ఏం ఉందో చెబుతావా?" అంటూ నవ్వాడు భగవంతం.

"ఓ! చెబుతాను. సంధ్యాదేవిని ఎంత తొందరగా కలుసుకోవాలా అన్న తపనతో వేడెక్కిపోతున్నాడు సార్! ఈ రంగు ఆ వేడికి గుర్తు" అన్నాడు తడుముకోకుండా.

"ఒరే! నువ్వు సినిమాలు ఎక్కువ చూసి పాడైపోతున్నావు. అసలు నిన్ను అడగడం నా బుద్ధి పొరపాటు. సరేగానీ డ్రైవింగు సరిగ్గా చెయ్యి."

❁ ❁ ❁


ఈ రోజు మనస్సు ఎందుకో తన తప్పొప్పుల

వారం వారం కథా ప్రభ

# వాస్తవిక చిత్రం

## కాట్రపు రమాదేవి





పట్టికను బేరీజు వేస్తూనే ఉంది. ఎంత వద్దనుకున్నా అతుకులబొంత లాంటి తన జీవితాన్ని తడుముతూనే ఉంది.

పార్వతి పెళ్లైనప్పటి నుండీ ఎన్నో కష్టాలు పడింది. తను పడింది అనటంకన్నా నేను పెట్టాను అనడం సబబుగా ఉంటుందేమో! వాటినన్నిటినీ సహిస్తూ కూడా తననే ఎంతో ప్రేమగా చూసేది. ఆక్సిడెంట్‌లో కాలు విరిగితే ఎంతో చాకిరీ చేసి కాలు వచ్చేలా చేసింది.

పెద్దాడు ఈ ఏడు పదో తరగతిలో చేరాడు. వాడిని చదువులోకన్నా తన పనిలోనే పెడితేనే బావుంటుందేమో! చదువులకే ఎంతో పెట్టుబడి పెట్టాలి, తర్వాత ఉద్యోగాలు లేకపోతే అటు తన పనీ రాక, నిరుద్యోగిగా ఉంటే కష్టం.



## ప్రశంస లందుకున్న జయసుధ

ప్రముఖ నటి జయసుధ తొలిసారిగా కథ రాసి దర్శకత్వం వహించిన 'శాంతినికేతన్' టీ.వీ. సీరియల్ 'ఈటీవీలో' ప్రసారమవుతూ ప్రశంస లందుకుంటోంది. ఎంతో అనుభవం ఉన్న దర్శకురాలిలా ఆమె శాంతినికేతన్‌ను తీర్చిదిద్దారు. ప్రతి సీన్‌నూ పండించింది. ఈ సీరియల్ చూసిన వారికి దర్శకత్వంలో 'జయసుధ'కు ఇంత అనుభవం ఉందా? అని అనిపించక తప్పదు. జయసుధ తన అనుభవంతో సినిమాకు దర్శకత్వం వహిస్తే తప్పకుండా హిట్ అవుతుందనడంలో సందేహం లేదు. సో, జయసుధగారూ! ఆ ప్రయత్నంలో ఉంటారని ఆశించవచ్చునా?

ఎస్.ఆర్.ఆర్.



## అపజయం

రాజమండ్రి దర్శక, నిర్మాత బి.వి.రామానందం 'వరూధిని' చిత్రం నిర్మిస్తూ రంగారావుకు ప్రవరుని భూమికనిచ్చి ప్రోత్సహించారు. ఆ చిత్రం అపజయం పాలవటంతో ఎస్.వి.రంగారావు నట జీవితానికి కొంతకాలం విఘాతం ఏర్పడింది.

సేకరణ: అట్లూరి శరత్‌బాబు

చిన్నది కూడా తల్లి దగ్గరే ఉంది. అది చిన్నప్పటి నుండి అమ్మమ్మ దగ్గరే ఉంటోంది. అవును మరి, తను తాగి వచ్చి పార్వతిని కొడుతున్నప్పుడు చూడలేక, అది గట్టిగా ఏడుస్తూ ఉంటే పనిలో పని అన్నట్లుగా దానికీ దెబ్బలు పడేవి. అది దడుసుకుని జ్వరం తెచ్చుకునేది. రోజుల తరబడి మంచాన్ని అంటిపెట్టుకుని ఉండేది. ఇదంతా చూడలేక వాళ్ల అమ్మమ్మ దాన్ని తన దగ్గరకు తీసుకుని వెళ్లిపోయింది.

పెళ్లాం, పిలల్ని చావబాది, వాళ్లు ఉసూరుమని ఏడుస్తుంటే, తను ఏం సుఖపడ్డాడు? తన కోపం, దెబ్బలు వాళ్లు జీవితాంతం మర్చిపోరు కదా! మగవాడినన్న అహంకారం, పెళ్లాన్ని కొడితే అది చచ్చినట్లు పడి ఉండక ఏం చేస్తుందన్న అహం తనకుండబట్టే కదా!

శాంతం, సహనం, పోతపోసిన ఆ సగటు భారతనారి తనను క్షమించినా భగవంతుడు తనను ఎప్పటికీ క్షమించడు. తను ఇంట్లోంచి వెళ్ళగొట్టిన పార్వతిని మళ్లీ జీవితంలో కలుసుకోగలడా? లోకంలో తనలాగ పెళ్లాం పిల్లల్ని హింసించే మూర్ఖులు, అహంభావులు ఉన్న సంసారాలు బాగుపడవేమో?

వాళ్ల అమ్మ ఇంట్లోంచి వెళ్లిపోయేటప్పుడు పెద్దాడు తనకేసి చూసిన ఆ చూపులో ఎన్ని రకాల భావాలున్నాయో? వాడి ఆ చూపులను తట్టుకోలేక తనకు ఒక్కసారి చచ్చిపోవాలనిపిస్తుంది. వాడిని నేరుగా చూడాలంటేనే తనకి భయం.

❁ ❁ ❁

"ఏమిటి సార్! పిలిస్తే పలకరు. అంత నిద్ర అయితే ఎలా? అక్కడికి వెళ్లాక పడుకుందురుగాని. నాక్కొంచెం కంపెనీ ఇవ్వండి సార్! ఆకాశ పందిరిలో నీకు నాకు పెళ్లంట. అప్సరసలే పేరంట్రాండ్రు, దేవతలే పురోహితులంట." హుషారుగా మళ్లీ పాట అందుకున్నాడు రాము.

"ఒరేయ్! నీ నోటికి కాసేపు రెస్ట్ ఇవ్వరా." విసుక్కున్నాడు భగవంతం.

"అలాగే సార్!" బుద్ధిగా తలూపాడు.

గమ్యాన్ని చేరాలంటే ఇంకా కొన్ని గంటలు పడుతుంది. ఈలోగా మనసు మళ్లీ తప్పొప్పుల పట్టిక దగ్గరకు వెళ్లిపోయింది.

కూతురికి జ్ఞానం వచ్చాక, ఒక్కసారీ తనను 'నాన్నా' అని ప్రేమగా పిలిచినట్లు తనకు జ్ఞాపకం లేదు. అవును మరి, తనూ ముచ్చటపడి ఎప్పుడూ దగ్గరకు తీసిన పాపాన పోలేదు. పెళ్లాన్నే 'ఒసే', 'ముం..' అని పిలిచే గొప్ప సంస్కారమున్న తను పిలిచి చేరదియ్యడం కూడానా! సంపాదించిందంతా వ్యసనాలకే ఖర్చు పెట్టాడు. సారా కొట్లో అచ్చమ్మే తన వల్ల బాగుపడిందేమో!

వేను ఒక్క కుదుపుతో హఠాత్తుగా ఆగిపోయింది. స్పీడ్ బ్రేకర్‌ను చూసుకోకపోవడంతో వేను అంత ఎత్తున ఎగరడంతో తలకు దెబ్బ తగిలింది. 'అబ్బా' అనుకుంటూ తలను చేత్తో నొక్కిపట్టుకున్నాడు భగవంతం.

"చిత్తం బన్యాయత్తమైతే అంటే ఇదేరా నీకింక డ్రైవింగు అప్పజెప్పకూడదు. ఏదో ఈ పెళ్లి కాంట్రాక్టుల్లో నువ్వుంటే అన్నీ చూసుకుంటావని అన్నయ్యకు వెర్రి భ్రమగానీ, నాకేం నమ్మకం లేదు."

"సార్! అలాగంటారేమిటి? ఎవరికైనా వస్తుంది ఒక్కోసారి." అంటూ మళ్లీ పాట అందుకోబోయాడు.

"ఇదుగో నువ్వు మళ్లీ పాట పాడకు. నీకు ఈ ఏడు పెళ్లి చేసెయ్యమని మీ నాన్నతో చెప్తాలే గాని సరిగ్గా పద."

చల్లగాలికి మెల్లిగా కునుకుపడ్తోంది భగవంతానికి. ఆలోచనల వేడి కొంత తగ్గి ప్రశాంతంగా ఉన్నట్లనిపించింది. ఎవరో వెంట్రుకల్లో సుతారంగా వేళ్లను పోనిచ్చి లేపుతున్నట్లుగా అనిపించింది. ఆ స్పర్శే ఎంతో హాయిగా ఉన్నట్లనిపిస్తోంది. ఆ అనుభూతి అలాగే ఉంటే బావుండుననిపిస్తోంది.

"సార్! ఒక్కసారి కళ్లు తెరిచి చూడండి. వేను ఎక్కింది మొదలు చూస్తున్నాను. ఏమిటో మీలో మీరే బాధపడిపోతున్నారు." గట్టిగా అన్నాడు రాము.

కల చెదిరిపోయింది భగవంతానికి.

ఎదురుగా బస్సు ఆగి ఉంది. ఆ బస్సును దోపిడీ చేశారుట. దూరంగా వస్తున్న తమ వేను లైట్లను చూసి పారిపోయారుట. "నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతంలో బస్సును ఆపి, ఇలా నిలువు దోపిడీ చేస్తే ఎంత భయపడ్డారో కదా వాళ్లు. ఇంతమందిని హింసించి, ఆ డబ్బుతో పబ్బం గడుపుకునే వాళ్లను కర్కోటకులన్నా సరిపోదేమో! సార్! నేను ఒక్కసారి బస్సులోకి చూసి వస్తాను. ఛీ ఛీ! వీళ్లు మనుష్య జన్మ ఎందుకు ఎత్తారో?" అంటూ వ్యాను నుండి దిగాడు రాము.

ఆ మాట తనని అంటున్నట్లే ఉలిక్కిపడ్డాడు భగవంతం. తను పార్వతికి, పిల్లలకి చేసిన ద్రోహం కూడా అంతే కదా! రేపు తన కొడుకూ సరైన ఆలనాపాలనా లేక ఇలా తయారైతే ఆ పాపం ఎవరిది?

ఎదురుగా రాముతో కలిసి నడిచి వస్తున్న పార్వతి, పిల్లల్ని చూస్తుంటే కలో, నిజమో తెలీలేదు భగవంతానికి.

"బస్సులో ఉంటే తీసుకు వచ్చాను సార్" అన్న రాము మాటలు చెవిన పడనేలేదు భగవంతానికి.

◆